క్లుప్తంగా

అవార్డుల ప్రదానం



మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకానంద రాథోడ్ ఖమ్మం కేఎన్‌డీ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. దీంతో గురువారం కేఎన్‌డీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా అలకానందకు లెజండ్, సీతార్ అవార్డులను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నట్లు తల్లిదండ్రులు రాజుకుమార్, దివ్య తెలిపారు.

రెండు ఇళ్లలో చోరీ

గణపురం: మండలకేంద్రానికి చెందిన ఎస్‌కే చోటేమియా, ఎస్‌కే సలీమ్ తండ్రి కొడుకుల ఇళ్లలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బంధువుల కథనం ప్రకారం.. తండ్రి కొడుకుల కుటుంబాలు బతుకుదెరువు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడిపెల్లిగూడేనికి వెళ్లారని తెలిపారు. కాగా, శుక్రవారం ఉదయం అటుగా వెళ్లిన వారికి రెండు ఇళ్ల తలుపులు తీసి ఉన్నట్లు కనిపించిందని తెలిపారు. కాగా, ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి ఉండడంతో పాటు సామాన్లు చిందర వందరగా కనిపించడంతో చోరీ జరిగినట్లు గుర్తించి ఇరువురు కుటుంబాలకు సమాచారం ఇచ్చి పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయంగా ఎస్సై ఆర్ అశోక్‌ను వివరణ కోరగా బాధిత కుటుంబాలు దూర ప్రాంతంలో ఉండటంతో ఇప్పటి వరకు తమ వద్దకు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేదని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

టేకుమట్ల: డబ్బులు ఇవ్వాలంటూ వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై దాట్ల కుమారస్వామి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని కోడూరి చంద్రయ్య వద్దకు బుధవారం రాత్రి వచ్చి మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వమని మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగి నరేష్ కోరగా, లేవని అనడంతో దుర్భాషలాడుతు కర్రతో దాడి చేశాడు. కాగా బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితుడు సంగి నరేశ్ పాటు, చంద్రయ్యపై దాడి చేయడానికి సహకరించిన సంగి శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

బహుమతుల అందజేత



కాటారం: మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కొత్తపల్లి ఫైర్ క్రాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. రూ.1999, ఆపై క్రాకర్స్ కొనుగోలుపై కొనుగోలుదారులకు కూపన్స్ అందజేశారు. అనంతరం డ్రా నిర్వహించగా మండలంలోని అంకుషాపూర్‌కు చెందిన కంపె రాజు 20 గ్రాముల సిల్వర్ కాయిన్, కొత్తపల్లికి చెందిన ముల్కల్ల సందీప్ 5 గ్రాముల సిల్వర్‌ను గెలుచుకున్నారు. వీరికి సదరు యజమాన్యం డ్రా బహుమతులను అందజేశారు.

పరామర్శ



మొగుళ్లపల్లి : మండలంలోని మెట్టుపల్లికి చెందిన యార ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, చిట్యాల ఏఎంసీ వైస్ చైర్మన్ రఫీ, నాయకులు తక్కళ్లపల్లి రాజు, నరహరి బక్కిరెడ్డి, ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, చిలుకూరి దేవేందర్‌రెడ్డి, మంద సుధాకర్, స్వామి, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక



వెంకటాపురం(ఎం) : మండల కేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాలకు చెందిన కొండా వర్షిని, వేద, ఆశ్విత హాకీ క్రీడలో, ఎండీ. సనా బ్యాడ్మింటన్‌లో, యాస్మినా హ్యాండ్‌బాల్, ఇర్ఫానా షటిల్, జేష్టిత, సన్విత క్రికెట్, సమీనా, అప్స ఫుట్‌బాల్, రీష్మా పరుగుపందెం పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ వందన తెలి పారు. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇ టీవల జరిగిన ఉ మ్మ డి జిల్లా స్థాయి పో టీలలో విద్యార్థులు అ త్యంత ప్రతిభ కనబ రిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో ప్రిన్సిపాల్ వందనతో పాటు పీడీ నవ్య విద్యార్థుల ను అభినందించారు.



మొగుళ్లపల్లి: దీపావళి సంబురాల్లో కుటుంబ సభ్యులు



తాడిచర్ల చీటీపల్లిలో పూజలు



భూపాలపల్లి అర్బన్: వేడుకల్లో చిన్నారి

ఘనంగా దీపావళి వేడుకలు

కాటారం : కాటారం, మహాముత్తారం మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో గురు, శుక్రవారం దీపావళి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు ఆనంద ధర్మశాస్త అయప్పస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయాలు సందడిగా మారాయి. ఇళ్లను దీపాలు, విద్యుత్ కాంతులతో అలంకరించారు. వ్యాపారసంస్థలు, ఇళ్లలో లక్ష్మి పూజలు చేశారు. శుక్రవారం సాయంత్రం పలువురు ఇళ్లలో కేదారేశ్వర వ్రతాలు జరుపుకున్నారు. ఇళ్ల ముందు వెలిగించిన దీపాలతో కాలనీలు కాంతివంతంగా మారిపోయాయి. పిల్లలు, పెద్దలు టపాసులు పేల్చి ఆనందంగా గడిపారు.

మొగుళ్లపల్లి/టేకుమట్ల/రేగొండ: మండలాల్లోని అన్ని గ్రామాల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేదారేశ్వరస్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం బాణసంచాలు కాల్చారు.



మల్హర్: తాడిచర్లలో పూజలు చేస్తున్న మహిళలు

మల్హర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దీపావళి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తాడిచర్లలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



టేకుమట్ల: దీపం వెలిగిస్తున్న యువతి



మొగుళ్లపల్లిలో..



రేగొండ: తిరుమలగిరిలో..



టేకుమట్ల: బాణసంచా పేల్చుతున్న చిన్నారులు



టేకుమట్లలోని బాణసంచా దుకాణం వద్ద జనాల సందడి

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

చిట్యాల: మండలంలోని జడలపేట గ్రామంలో బేకరీ షాప్ నడుపుకుంటున్న రాజస్థాన్‌కు చెందిన ముఖేష్ నాలుగు రోజుల క్రితం భూపాలపల్లికి వెళ్తు సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది కొమల, మమత, లాల్‌సింగ్‌లు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించారు. కాగా, బాధితుడికి ఎస్సై చేతుల మీదుగా గురువారం అందజేశారు.

మొగుళ్లపల్లిలో..



సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న పోలీసులు

మొగుళ్లపల్లి : మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన నైనకంటి కిషన్ ఇటీవల తన సెల్‌ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్పందించిన పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి రామగుండంలో ఉందని గుర్తించారు.అక్కడి పోలీసుల సహకారంతో సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్సై వెంకటరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగించారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



టేకుమట్ల: ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాలలో..

టేకుమట్ల: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశ పెట్టిన మహోన్నత వ్యక్తి అని ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపెల్లి వీరేశం, సదానందం, శాస్త్రాల కిరణ్, కత్తి సంపత్, చిరంజీవి, తిరుపతి, వంగ నరేష్, కోరె చంద్రమౌళి, కూడగాని అనిల్, సాయి పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు గురువారం నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా, మండల నాయకులు మూల శంకర్ గౌడ్, దొడ్డి కిష్టయ్య, బొట్ల రవి, చిలుకల రాయకొంరు, అల్లం కొండ కుమార్, బుర్ర లక్ష్మన్, శ్రీనివాస్, అల్లం రాజు, సమ్మయ్య, సదయ్య, రవీందర్, నాగరాజు, చంద్రకిరణ్, సుమన్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కాటారం : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా భావించి క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన బొమ్మాపూర్, ద్వితీయ స్థానంలో నిలిచిన గంగారం జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ వెంకటేశ్వరరావు, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సర్వన్, బొడ్డు కిశోర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న నాయకులు

నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

టేకుమట్ల: శ్రీ అభయాంజనేయ గూడ్స్ ట్రాలీ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొప్పుల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి ఐలుకొమురు, ఉపాధ్యక్షుడిగా మహేష్, కోశాధికారిగా నస్పూరి మల్లయ్య, కార్యదర్శులుగా నర్సయ్య, బండెల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా దూడం రాజు, పాకాల సురేష్, బొల్లు మహిపాల్‌రెడ్డి, కొలుగూరి అనిల్, అంబీర్ సంతోష్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నియామకం

చిట్యాల: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ కమిటీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. టౌన్ అధ్యక్షుడిగా మైదం రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పుల్ల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడిగా శనిగరపు మొగిలి, ఉపాధ్యక్షులుగా ఆరెపల్లి నర్సింహారాములు, సహాయ కార్యదర్శిగా ఆరేపల్లి రామస్వామి, కోశాధికారిగా గుర్రం అశోక్, ప్రచార కార్యదర్శిగా ఆరెపల్లి లక్ష్మయ్య, కమిటీ సభ్యులుగా ఏకు కిషన్, సరిగొమ్ముల ఆనందం, కుమార్, పంబాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోంరు, గడ్డం కొమురయ్య, అల్లం కొండ కుమార్, శంకర్‌గౌడ్, లక్ష్మన్ గౌడ్, సమ్మయ్య, రవీందర్, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వల్లభాయ్‌పటేల్ జయంతి



వల్లభాయ్‌పటేల్ జయంతిని నిర్వహిస్తున్న అధికారులు

భూపాలపల్లి: సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏఓ ఖాజా మోహినుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ సర్దార్ వల్ల బాయ్ పటేల్ జయంతి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) వేడుకలుగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. దేశ ఐక్యతకు, సార్వభౌమత్వానికి కట్టుబడిన వ్యక్తి వల్లభాయ్ పటేల్ అని ఆయన సేవలను కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఐక్యత కోసం చేసిన కృషిని ప్రస్తావించారు. భారతదేశ సంస్కృతి, భాషలు, జీవన విధానాలు భిన్నమైనప్పటికీ అందరం ఒక్కటేనని, ఈ ఐక్యత మన దేశ సార్వభౌమత్వానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన పేర్కొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు



మొగుళ్లపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న గులాం నబీ

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి, మెట్టుపల్లి, ఎల్లారెడ్డిపల్లి, వేములపల్లి గ్రామాల్లో ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గులాం నబీ హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. వివిధ రంగాల్లోని కార్మికుల ఉన్నతి కోసం నిరంతరం పోరాటానికి యూనియన్ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నిమ్మల రాజయ్య, బీసీ సంఘం జిల్లా నాయకులు జమలాపురం రమేశ్ సుదమల్ల స్వామి, హమాలీ సంఘం నాయకులు రాములు, కిరణ్, తిరుపతి, సమ్మయ్య, రాజు, చంద్రమౌళి పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ శ్రీవాణి

చిట్యాల: వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ (డీసీసీ) చిట్యాల బ్యాంక్ పరిధిలోని రైతులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ ఎ.శ్రీవాణి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్యపల్లిలో బ్యాంక్ సేవలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. రైతులకు బ్యాంక్ అందిస్తున్న ఇన్సూరెన్స్, మార్ట్‌గేజ్ లోన్స్, క్రాప్‌లోన్స్, గోల్డ్‌లోన్స్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిక్స్ డిపాజిట్స్ పైన ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పోశాల రాజేష్, సిబ్బంది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ అంతర్గత భద్రతకు కృషి చేయాలి

మొగుళ్లపల్లి : దేశ అంతర్గత భద్రతకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఎస్సై బొరగల అశోక్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరిచుకొని జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ సమైక్యతతో ఉండాలన్నారు. వల్లబాయ్ పటేల్ దర్శనీయతను యువత అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం ఆయన పోలీసు సిబ్బందితో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు

ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభం

ములుగు రూరల్: ములుగు మండలంలో ఇంటింటి సర్వే శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు సర్వేను జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీఓ రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 150 మందికి ఒక ఎన్యుమరేటర్ సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని అన్నారు. సర్వేలో తప్పనిసరిగా ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల మేరకు కొనసాగించాలని సూచించారు.

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటింటా కుటుంబ సర్వే చేపట్టినట్లు తహసీల్దార్ జగదీశ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓడవాడలో కుటుంబ సర్వేను జగదీశ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా ముందస్తుగా కుటుంబాలు ఎన్ని ఉన్నాయని ఉద్దేశ్యంతో ఈ సర్వేను చేపట్టినట్లు తెలిపారు.